REGD. NO. A. 18

విడిప్రతి 0-20 న. పై.

శుక్రవారం 30-11-62

# జమీన్‌రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 34 ]  సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి  [ సంచిక 48



20 తేది నెల్లూరు బహిరంగసభలో దేశరక్షణ నిధికి వచ్చిన నాలుగు ఒత్తాయీలను వేలంవేస్తున్న మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి. యాలంపాట పాడుతున్న కలెక్టరు శ్రీ రాజగోపాల్.

## రాజీ ప్రతిపాదన లంగీకరించడం

# చైనాకు దాసోహమనడమే!

## యుద్ధాన్ని చైనా ఎందుకు విరమించింది?

### సరిహద్దులో ప్రశాంతత

పెకింగ్‌ప్రభుత్వం ప్రకటించినమేరకు, యుద్ధవిరమణ జరిగింది. గత 22 తేది నుండి యిప్పటివరకు లడక్, ఈశాన్యసరిహద్దు రంగాలలో ఎక్కడా కాల్పులు జరగలేదు. ఉభయరంగాలలోను భారత-చైనా సైనికదళాలు ఎదురెదురుగా నిల్చివున్నవి. రేపటినుండి (1 తేది) చైనా వుపసంహరణ ఏవిధంగా వుంటుందో చూడవలసి వున్నది.

### శత్రుముఖంనుండి విముక్తులయిన 5 వేల భారతసైనికులు

నేఫా రంగం లోని సేలా ప్రాంతము, బోండిలాలమధ్య యిటీవల శత్రుశ్రేణుల లో చిక్కుపడిపోయిన వేలాది భారత సైనికులు సైనికాధికారులు సురక్షితప్రాంతాలకు క్షేమంగా తిరిగివస్తున్నట్లు వార్తలు తెలుపుతున్నాయి. తిరిగివచ్చిన సైనికులు ఐదు వేల మందికిపైగా వుండవచ్చునని తెలుస్తున్నది. అడవులతోనిండిన దుర్గమ పర్వతప్రాంతాలలో ఎముకలు కొరికే చలిలో రోజుల పర్యంతం ప్రయాణం సాగిస్తూ, అతికష్టంమీద వారు తిరిగివస్తున్నారు. సేలా కనుమలో చిక్కుపడిపోయిన యీసైనికదళాల కమాండరు మేజర్‌జనరల్ ఏ. యస్. పథానియాకూడ ఒక హెలికాప్టర్ సహాయంతో సురక్షితప్రాంతానికి తిరిగివచ్చారు.

గాయపడిన సైనికులను, వ్యాధిగ్రస్తులైనవారిని ఎక్కించుకొనడానికి, భారత వైమానిక దళానికి చెందిన పైలట్లు, హెలికాప్టరులను దుర్గమమైన లోయలలో నడిపించి ఎంతో గణనీయమైన సేవచేశారు.

### చైనాసేనల వ్యూహాల పరిశీలన

ఈశాన్యసరిహద్దు ఏజెన్సీ ప్రాంత యుద్ధరంగంలో రక్షణసమస్యలను; చైనీయులు యిటీవల ముందుకు దొచ్చుకొని వచ్చినప్పుడు అనుసరించిన వ్యూహాన్ని గురించి రెండుమూడురోజులపాటు అమెరికా, బ్రిటిష్ మిలిటరీనిపుణులు ప్రత్యక్షంగా పరిశీలించివచ్చారు. ఈ నిపుణులు స్థానిక సైనికాధికారులతో సంప్రతింపులుజరిపారు.

ఈ మిలిటరీ నిపుణులలో బ్రిటిష్ సర్వసైన్యాధిపతి సర్ రిచర్డుహల్, అమెరికా యుద్ధనిపుణుడు జనరల్ పాల్ఆడమ్స్ వున్నారు. కొరియాయుద్ధాన్ని నడిపింది జనరల్ ఆడమ్స్.

12 సంవత్సరాలక్రితమే చైనా యుద్ధతంత్రం గురించిన అనుభవం, కొరియా యుద్ధంద్వారా అమెరికాకు తెలిసియున్నది. ఇప్పుడు పై పరిశీలనవల్ల నేఫాలోను, లడక్‌లోను చైనీయుల యుద్ధవ్యూహాన్ని, స్వభావాన్ని గురించి ఆకళింపుచేసుకొని, ఖచ్చితంగా అంచనావేయడానికి అవకాశం కలిగింది. నేఫాలోను, లడక్‌లోను చైనా ముప్పును ఎదుర్కొనడానికి త్వరలో ఒక

—కొరవ 12-వ పేజీలో

అయుధాల కొరకు ఆభరణాలు ఇవ్వండి

* * *

జాతీయరక్షణ నిధికి ఉదారంగా విరాళాలివ్వండి

## అవాంతరంలోగూడా అంతఃకలహాలేనా?

( మా హైదరాబాదు విలేఖరి )

ఏది ఏమయిపోయినా మనకాంగ్రెస్ వారుమాత్రం అంతఃకలహాలను అంత తేలికగా కట్టిపెట్టుకునేటట్లులేదు. ఏ ఐ సి సి దగ్గరనుండి జిల్లాసంఘంవరకు అంతా పాత కక్షలు త్రవ్వుతూనే వున్నారు. జనరల్ ఎన్నికలనాటి ధాత్రుద్రోహాల విషయమై వెంటనే దర్యాప్తుచేసి, తగుచర్య తీసుకోవలసిందిగా ఏఐసిసి, ఈ అవాంతర పరిస్థితిలోకూడా ఆదేశాలు పంపుతూనే వున్నదట.

అంతేగాదు, కాంగ్రెసువాదుల కక్షలన్నిటికీ అడుగున మిగిలియున్న ప్రాథమిక సభ్యత్వం విషయమైకూడా చురుకుగా ఆదేశాలు పంపుతున్నారట.

ఒకవంక దేశంలో అగ్నిపర్వతం బద్దలవుతుంటే, అవరసిరోధ్రవర్తులవారి పన అంధ్రనాయకులు పైనించి క్రిందిదాకా పాతకక్షలు, దెప్పిపొడుపులు, పాత అధ్యక్షుడు ఆయాశ్వ పైకి వదులుతూనే వుండటం శోచనీయం.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బ్రహ్మయ్యగారు, యేదియేమైనా, త్యాగధనుడు,గాంధీజీనిచూచినవ్యక్తి, స్వాతంత్ర్య పోరాటాన్ని స్వయంగా నడిపినవ్యక్తి, అన్నిటికన్నా వున్నవారిలో వయోవృద్ధుడుకూడా.

ఈ సభ్యత్వాలవిషయం యిప్పుడు చేపట్టడం మంచిదికాదనే అభిప్రాయాన్ని వీరు నిన్న వారికి ఒక లేఖరూపంలో వ్యక్తంచేశారట. లాల్‌బహదూర్‌జీ అయినా యీ అసత్యాన్ని గ్రహించకపోతారా అని అయన నమ్మకం.

ధాత్రుద్రోహాల విచారణకూడా ప్రస్తుతానికి నిలిపివుంచడమే వుత్తమమని అంతరాత్మ చెబుతూన్నా, ఢిల్లీకి వెళ్ళినవారి ఒత్తిళ్ళను తప్పించుకునేందుకే విచారణ కాండ అంటూ తప్పనిసరిగా ప్రారంభించారు!

ఢిల్లీలోని అగ్రనాయకులు అనేకవిష

—కొరవ 7 వ పేజీలో

## నిర్మలవారి

1963 సంక్రాంతి శుభసమయమున

### గొప్ప బహుమతులు

**1-12-62** తేది మొదలు **12-1-63** తేది వరకు

## అన్నీ రొక్కబహుమతులే!

మొత్తం ప్రైజులు 20 — మొత్తం రూ. 2666-00

1-వ ప్రైజు రూ. 1000 రొక్కం  3-వ ప్రైజు రూ. 250 రొక్కం
2-వ ప్రైజు రూ. 500 „  4-వ ప్రైజు రూ. 116 „

మిగతా 16 ప్రైజులు రూ. 50 వంతున రూ. 800 పంచిపెట్టబడును.

మావద్ద నిర్మల స్పెషల్ కాఫీపొడి 200 గ్రాములు కొన్నవారికి ఒకబిల్లు యివ్వబడును. దాని డూప్లికేటుబిల్లును కొన్నవారిఎదుటనే ఒక సీలువేసినపెట్టెలో వేయబడును. ఆ పెట్టెలోని డూప్లికేటు బిల్లులన్నియూ 14-1-63 తేది సంక్రాంతిరోజున ఉదయం 9 గంIకు మా అంగడివద్ద పెద్దల సమక్షమున ప్రైజులు ఎత్తబడును. వాడకందార్లుగూడా ఉండవచ్చును. ప్రైజులు వచ్చినవారు ఆ దినము మొదలుకొని 31-1-63 తేది లోగా తీసుకొనిపోవచ్చును.

గమనిక :- 30-11-62 నుండి స్పెషల్ కాఫీపొడిలో కూపన్లు పెట్టబడవు. ప్రతి 200 గ్రాములు నిర్మల స్పెషల్ కాఫీపొడి కొన్నవారందరికీ అత్యంతాకర్షణీయమైన 14X20 క్యాలెండరు యీ క్రింద కనుపరచినవారివద్దగా ఉచితంగా యివ్వబడును.

(1) నిర్మల కాఫీవర్క్సు - ట్రంకురోడ్డు-నెల్లూరు (2) శ్రీనివాసస్టోర్సు - ట్రంకురోడ్డు-నెల్లూరు (3) పూర్ణ బిస్కెట్‌ఫ్యాక్టరీ - సుబేదారుపేట-నెల్లూరు (4) పూర్ణ బిస్కెట్‌ఫ్యాక్టరీ - స్టోన్‌హౌస్‌పేట బ్రాంచి-నెల్లూరు (5) లక్ష్మీ ఫ్యాన్సీస్టోర్సు - స్టోన్‌హౌస్‌పేట బ్రాంచి-నెల్లూరు (6) ఎ. కోటేశ్వరరావు - స్టోన్‌హౌస్‌పేట బ్రాంచి-నెల్లూరు (7) లక్ష్మీస్టోర్సు - ట్రంకురోడ్డు-కావలి.

—నిర్మల కాఫీవర్క్సు - ట్రంకురోడ్డు-నెల్లూరు.

